జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 1, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని
# కోకపేటలో దారుణం

- మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తులతో దాడి
- తీవ్రగాయాలతో యాదగిరి అక్కడికక్కడ మృతి



7లో..



- బతకమ్మ పండగ అంటేనే మహిళల పండగ
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ లో ఘనంగా బతకమ్మ సంబరాలు
- బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు
# బతకమ్మ పండగ ప్రతీక

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ బతుకమ్మ సంబరాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం మహిళలతో కలిసి బతకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దసరా పండగ బతుకమ్మ సంబరాలను రాష్ట్ర పండగ ప్రకటించి సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు అతిపెద్ద పెద్ద పండుగ అని,

వివరాలు 2లో..

# భారీగా పట్టుబడ్డ గంజాయి

**- గంజాయి పట్టుకున్న రాచకొండ ఎస్ ఓ టి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి హైదరాబాద్ లో డ్రగ్స్, గంజాయి సరఫరా నియంత్రణకై ప్రభుత్వం ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా.. ఎక్కడికక్కడ దాడులు చేసి గంజాయి బ్యాచ్ ను అరెస్ట్ చేసినా.. పోలీసులు నిఘా పెట్టి తనిఖీ చేస్తూ గంజాయి రవాణ, విక్రయాను అడ్డుకుంటున్నప్పటికీ గంజాయి దందా మాత్రం ఆగడం లేదు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస యువత భావిత రాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం

6 లో..



## ర్యాపిడోతో పర్యాటక శాఖ
# 'హెరిటేజ్ కెప్టెన్స్' కార్యక్రమం

3 లో..



# నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకపేటలో దారుణం

**- మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తులతో దాడి**

**- తీవ్రగాయాలతో యాదగిరి అక్కడికక్కడ మృతి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** మద్యం మత్తులో స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఇద్దరు స్నేహితులు కలిసి మరో స్నేహితులపై కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేటలో చోటుచేసుకుంది. నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేటలో ఉన్న డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో స్నేహితులు యాదగిరి, అప్రోచ్, నవాజ్ లు కలిసి ఫుల్లుగా మద్యం సేవించారు. అనంతరం వీరి ముగ్గురి మధ్య గొడవ తలెత్తింది. దీంతో అప్రోచ్, నవాజ్ ఇద్దరు కలిసి అతని స్నేహితుడు ఈ యాదగిరిడి కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు దీంతో తీవ్రంగా గాయపడ్డ యాదగిరి కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించగా అప్పటికే యాదగిరి మృతి చెందినట్లు తెలుసుకున్నారు. మృతుడి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. యాదగిరి పై దాడి చేసిన అతని స్నేహితులు అప్రోచ్, నవాజ్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు

# బతకమ్మ పండగ ప్రతీక

**- బతకమ్మ పండగ అంటేనే మహిళల పండగ**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ లో ఘనంగా బతకమ్మ సంబరాలు**

**- బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ బతుకమ్మ సంబరాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం మహిళలతో కలిసి బతకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దసరా పండగ బతుకమ్మ సంబరాలను రాష్ట్ర పండగ ప్రకటించి సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు అతిపెద్ద పెద్ద పండుగ అని, వారు ఎంతో భక్తిశ్రద్ధలతో పువ్వులన్ని తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి పూజిస్తారు అన్నారు. నవరాత్రులలో దుర్గామాతను ప్రతిష్టించే ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటామన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేషనల్ కమిటీ సభ్యుడు పాలమాకుల జంగయ్యను సన్మానించిన సిపిఐ నాయకులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుండి 20 ఐదు వరకు చండీగర్ లో జరిగిన 25వ మహాసభలలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్యను సిపిఐ నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా సభ్యునిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. మహాసభలో ఎన్నికైన తర్వాత మొదటిసారిగా శంషాబాద్ వచ్చిన సందర్భంగా మంగళవారం సిపిఐ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పాలమాకుల జంగయ్యను శంషాబాద్ మండలం సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు, ఏఐటియుసి నాయకుడు గిలకరాజు తదితరులుపాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లెక్సీలు తొలగింపు

**-ఎంపీడీవో ఎంఏ కరీం**



**పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ఎంఏ కరీం సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఎంఏ కరీం మంగళవారం మండలం పరిధిలోని రంగాపూర్ గ్రామంను సందర్శించి గ్రామంలోని ఫ్లెక్సీలను తొలగించారు. రాజకీయ పార్టీలకు ఇతరత్రాలకు సంబంధించిన ఫ్లెక్సీలను పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు ఎన్నికల కోడ్ భాగంగా ఫ్లెక్సీలను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశ్వ తేజ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరావు మహారాజ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే యం నారాయణరావ్ మహారాజ్ ను మంగళవారం రోజు బషీరాబాద్ లో వారి నివాసం నందు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కలిసి వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది, వచ్చే స్థానిక ఎలక్షన్ పలు ముఖ్యమైన అంశాల గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి పటేల్, మునీందర్ రెడ్డి, రంగారెడ్డి,సికిందర్ ఖాన్, పాండురంగారెడ్డి,రాజక్,జమీర్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిపూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**-ఆడపడుచులకు మరపురాని ఘటం**

**-మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు**



**తాండూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** – తాండూరు పట్టణంలోని సాయిపూర్ 9వ వార్డ్ లోని తాత గుడి ఆవరణలో మంగళవారం రోజు ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని తాండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆర్తి రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని వాడ వాడాల మహిళలు ఎంతో సంతోషంగా ఉల్లాసభరితంగా ఆడి పాడే బతుకమ్మ సంబరాలు మర్చిపోలేమన్నారు. ఈ వేడుకలలో బతుకమ్మ ఆటపాటలతో సంబరాలను జరుపుకున్న ఆడపడుచులు సంతోషాన్ని వ్యక్త పరచడం ఆనందంగా ఉందన్నారు. ఆడపడుచులకు బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# జాతీయ స్థాయి అవార్డులు గెలిచిన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** భారత్‌లోని ప్రముఖ స్వతంత్ర క్రియేటివ్ ఏజెన్సీలలో ఒకటైన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ కేవలం రెండు వారాలలో జాతీయ స్థాయిలో వరుసగా పురస్కారాలను గెలుచుకుని విజయ పరంపరను కొనసాగిస్తోందని టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గత వారం, ప్రతిష్టాత్మకమైన మేడ్డీస్–2025 అవార్డ్స్‌లో తమ ప్రభావవంతమైన 'ఫాస్ట్ ఫ్యాషన్' ప్రచారానికి సిల్వర్ గెలుచుకున్న టెంపెస్ట్, ఇప్పుడు పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పి. ఆర్. సీ. ఐ) వారి చాణక్య అవార్డ్స్ 2025లో అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైందని తెలిపారు. ఇది, ఒక ఉన్నతమైన లక్ష్యంతో కూడిన క్రియేటివిటీ ప్రయాణంలో టెంపెస్ట్‌కు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచిందని అన్నారు. ఈ ప్రధాన పురస్కారంతో పాటు, టెంపెస్ట్ ఇవాళ జరిగిన పి. ఆర్. సీ. ఐ అవార్డ్స్ 2025లో వివిధ విభాగాలలో 1 గోల్డ్, 4 సిల్వర్ అవార్డులను కూడా గెలుచుకుందని తెలిపారు. ఇది టెంపెస్ట్ సృజనాత్మకతను, ప్రభావాన్ని చాటి చెబుతోందని తెలిపారు. ఈ విజయాలన్నీ తాము ప్రతి ప్రచారానికి తీసుకువచ్చే పట్టుదల, నిజాయితీని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ విజయాలు హైదరాబాద్, బెంగళూరు, పుణె, ముంబైలలో ఉన్న టెంపెస్ట్ నాలుగు కార్యాలయాలలో ఉన్న లోతైన సహకార సంస్కృతికి నిదర్శనం అన్నారు.

# వెటర్నరీ వ్యాక్సిన్ ఇండియా తయారీదారుల సంఘం ఏర్పాటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** వెటర్నరీ వ్యాక్సిన్ ఇండియా తయారీదారుల సంఘం(వివిఐఎంఎ)ను ఏర్పాటు చేసినట్లు వివిఐఎంఎ నూతన అధ్యక్షుడు, హెస్టర్ బయోసైన్సెస్ లిమిటెడ్ సీఈఓ, ఎండీ రాజీవ్ గాంధీ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెటర్నరీ వ్యాక్సిన్ తయారీదారులు ఏర్పాటు చేసిన వివిఐఎంఎ భారతదేశ జంతు ఆరోగ్య రంగానికి ఒక ముఖ్యమైన పరిణామం అన్నారు. ప్రధాని మోడీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా వివిఐఎంఎ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందన్నారు. ఇండియన్ ఇమ్యునాలజీ లిమిటెడ్ ఎండీ, వివిఐఎంఎ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వివిఐఎంఎ అనేది ప్రభుత్వేతర, లాభాపేక్షలేని సంస్థ అని, ఇది భారతదేశ పశువైద్య వ్యాక్సిన్ తయారీదారుల సమిష్టి గొంతుకగా పనిచేస్తుందని తెలిపారు. ఈనెల 25న ఢిల్లీలో వివిఐఎంఎ వ్యవస్థాపక సభ్యులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మధ్య జరిగిన సమావేశాలలో అక్కడి సహాయ మంత్రి ప్రొ. ఎస్. పి. సింగ్ బాఘెల్, కార్యదర్శి నరేష్ పాల్ గంగ్వార్, పశుసంవర్ధక కమిషనర్ డా. ప్రవీణ్ మాలిక్, అదనపు కార్యదర్శి వర్ష జోషి పాల్గొన్నట్లు చెప్పారు.

# హైసియా ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధి సదస్సు-2025




**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో సుస్థిరాభివృద్ధి సదస్సు–25తో పాటు అవార్డుల కార్యక్రమం నిర్వహించినట్లు హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నాదెళ్ల మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా సెర్ప్ సీఈఓ, ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ ఎన్జీవో ఎక్స్‌పోను ప్రారంభించారని తెలిపారు. హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అర్థవంతమైన అభివృద్ధికి పరిశ్రమ, ప్రభుత్వం, స్వచ్ఛం సంస్థల సహకారం అవసరం అన్నారు. సుస్థిర భవిష్యత్తు రూపకల్పనలో హైసియా పాత్రను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ హైదరాబాద్ డీసీ అధిపతి రఘు బొడ్డుపల్లి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, అధినేత మనీషా సాబూ, కాగ్నిజెంట్ ఫౌండేషన్ సీఈఓ దీపక్ ప్రభు మట్టి, ఎల్వీప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఎమెరిటస్ రామం ఆత్మకూరి పాల్గొన్నారు.

# ప్రోత్సహిస్తే తెలంగాణ ఆటగాళ్లు ప్రతిభ కనబరచగలరు

**-తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్**
**-క్లోజ్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-25 గెలుచుకున్న ధ్రువ్ కుమార్, ఆర్యా ద్వివేది**




**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** గేమ్‌పాయింట్ ఆధ్వర్యంలో టీ. ఎస్. ఆర్. ఏ, ఎస్. ఆర్. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్‌పాయింట్ తెలంగాణ స్టేట్ క్లోజ్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్–2025లో పురుషుల విభాగంలో ధ్రువ్ కుమార్ గంగశెట్టి, మహిళల విభాగంలో ఆర్యా ద్వివేది విజేతలుగా నిలిచారని గేమ్‌పాయింట్ సీఈవో ఆదిత్యరెడ్డి మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు సత్కారం చేసి, ఆటగాళ్లను మరింత ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించినట్లు తెలిపారు. బాయ్స్ అండర్ 13లో ప్రభాస్ కొండపార్థి ఇషాన్ షేక్‌ను ఓడించగా గర్ల్స్ అండర్ 15లో ధృతి గాంజి అన్యప్రశాంత్ నిచానీపై విజయం సాధించింది. బాయ్స్ అండర్ 17లో రోహన్ ఆరిగల విశ్మయ్ ప్రభును ఓడించాడు. మెన్స్ ఓవర్ 35లో సుర్వేష్ చౌహాన్ సందీప్ కొండపార్థిని ఓడించాడు. మెన్స్ ఓవర్ 40లో రమిత్ సింగ్ మయాంక్ మల్హాన్‌ను ఓడించాడు. మెన్స్ ఓవర్ 45లో భరత్ దానం ప్రియతోష్ దూబేపై విజయం సాధించాడు.

# ర్యాపిడోతో పర్యాటక శాఖ 'హెరిటేజ్ కెప్టెన్స్' కార్యక్రమం




**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** దేశంలో ప్రముఖ రైడ్ షేరింగ్ ప్లాట్‌ఫాంగా ఎదిగిన ర్యాపిడో తెలంగాణ ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖతో ఒక ఎంఓయూ కుదుర్చుకున్నట్లు ర్యాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ టూరిజం కాన్‌క్లేవ్–25 వేదికగా జరిగిన ఈ ఒప్పందం ప్రకారం 'ర్యాపిడో హెరిటేజ్ కెప్టెన్స్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా కొంతమంది ర్యాపిడో కెప్టెన్లను ఎంపిక చేసి, వారికి తెలంగాణలోని హెరిటేజ్ ప్రాంతాలు, సంస్కృతి తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని, తద్వారా స్థానికులు, పర్యాటకులు మరింత మెరుగైన అనుభవాన్ని పొందుతారని అన్నారు. పర్యాటక శాఖతో కలిసి సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ ర్యాపిడోతో ఈ భాగస్వామ్యం ద్వారా తెలంగాణ వారసత్వ ప్రదేశాలు మరింతగా అందరికీ అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**- మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ, సాయిబాబా నగర్ కాలనీలలో దుర్గామాత అమ్మవారి దేవాలయంలో 9వ రోజు శ్రీ దుర్గా దేవి మహా చండి అలంకరణ రూపంలో అమ్మవారిని దర్శించుకుని చండీ హెూమం మరియు అన్న ప్రసన్న కార్యక్రమం పూజలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, నాయకులు రావుల భాస్కర్, జనార్ధన్, మన్మోహన్ రెడ్డి, సంతు గౌడ్, రావుల రాజు , తలారి చిన్న, మధుసూదన్ రెడ్డి, కిషన్, బాలకృష్ణ, రమేష్ రెడ్డి, దత్తు, కుమార్ ముదిరాజ్, సతీష్, శంకర్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


# నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** గోపనపల్లి, నల్లగండ్లలో బీసీ యువగలం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామ ఈదమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బిసి యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరుడు కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే నల్లగండ్ల గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లోనూ కిరణ్ కుమార్ ముదిరాజ్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ ముదిరాజ్, రేవంత్ ముదిరాజ్, వంశి, ఆదిత్య ముదిరాజ్, భాస్కర్, చరణ్, సూర్య తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాలనీవాసులు బీసీ ఇవ్వగలం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా మారిన ఇండియన్ సినిమా

## -ఐఎండిబి-25 నివేదికలో వెల్లడి




**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** : సినిమాలు, టీవీ కార్యక్రమాలు, ప్రముఖుల గురించి సమాచారం కోసం ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన అధికారిక వనరు అయిన ఐఎండిబి(%ఙఙ.అఎఎ.ఙశీఎ%) మంగళవారం 25 ఏళ్ల భారతీయ సినిమా(2000-25)అనే నివేదికను విడుదల చేసిందని ఐఎండిబి ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇది గత పావు శతాబ్దంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమ పరిణామం యొక్క సమగ్ర విశ్లేషణను కలిగి ఉందన్నారు. ఈ విశ్లేషణ ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా నెలవారీ వినియోగదారుల నుండి ఐఎండిబి డేటా ఆధారంగా రూపొందించ బడిందన్నారు. ఈ నివేదిక జనవరి 1, 2000 మరియు ఆగస్టు 31, 2025 మధ్య ప్రతి సంవత్సరం విడుదలైన టాప్ ఐదు అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ సినిమాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ 130 సినిమాలు సమిష్టిగా 9.1 మిలియన్లకు పైగా ఐఎండిబి యూజర్ రేటింగ్‌లను కలిగి ఉన్నాయని తెలిపారు. సగటున ఒక్కోసినిమాకు 70 వేల కంటే ఎక్కువ, భాషలు, ఫార్మాట్‌లు, విడుదల నమూనాలలో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ఆసక్తి యొక్క ప్రత్యేకమైన, రేఖాంశ వీక్షణను అందిస్తాయని తెలిపారు. గత దశాబ్దంలో భారతీయ సినిమాల్లో జరిగిన అత్యంత పర్యవసానమైన పరిణామాలలో ఒకటి దక్షిణాది పరిశ్రమలు, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం జాతీయ స్పృహలోకి ఎదగడం అని ఐఎండిబి నివేదిక పేర్కొంది.

## లయన్ డాక్టర్ ఈ సూర్యనారాయణకు లయన్ డిస్ట్రిక్ట్ 320-ఏ జిల్లా బెస్ట్ కల్చరల్ కో-ఆర్డినేటర్ అవార్డు



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షులు, సాంస్కృతిక, సామాజిక సేవకులు లయన్ డాక్టర్ ఈఎస్ సూర్య నారాయణకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-ఏ జిల్లా బెస్ట్ కల్చరల్ కో-ఆర్డినేటర్ అవార్డు-2024-25ను డిస్టిక్ 320ఏ 2024-25 గవర్నర్ లయన్ డాక్టర్ కోటేశ్వరరావు, 2025-26 జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డిలు శ్రీ చక్రి అవార్డు డిస్ట్రిక్ట్ 320-ఏ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించి అందజేశారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ ఆర్ సునీల్ కుమార్, ఇంటర్నేషనల్ బెస్ట్ డైరెక్టర్ తో పాటు జిల్లా 320-ఏ ఫస్ట్ వీడిజి లయన్ సురేష్ జాగ్నా, సెకండ్ వీడిజీ లయన్ డాక్టర్ శశాంక్, అపార్ట్ అవార్డు కమిటీ చైర్మన్ లయన్ పి. ఆర్. కె. నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్. సీ. హెచ్ అపూర్వ చాప్టర్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్, సెక్రటరీ లయన్ మహేష్, ట్రెజరర్ లయన్ నైనా దేవి, తదితరులు సూర్య నారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి:** అసుర సంహారానికి పూనుకున్న అమ్మవారికి.. ముక్కోటి దేవతలు ఒక్కటిగా లోకోపకారం కోసం ఆయుధాలన్నీ అందించగా, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ జరుపుకుంటారని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని ఎంఐజి శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవాలయంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు వారి తనయులు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ లతో కలసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని వారి వాహనాలకు ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ వృత్తుల వారు తమకు జీవనోపాధిని అందించే పరికరాలను విజయదశమినాడు ఘనంగా పూజిస్తారని అన్నారు. ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదని కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, వృత్తి నిపుణులు తాము వాడే ఉపకరణాలను విశేషంగా ఆరాధిస్తారని అన్నారు. వృత్తిగతంగా,వ్యక్తిగతంగా,నిత్యజీవితంలో ఉపకరించే ఆయుధాల్ని పూజించి జీవన సమరంలో విజయాల్ని ప్రసాదించమని అమ్మను కోరుకుంటారని తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లు ఆకాంక్షించారు.

## ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి వాటర్ ట్యాంకులో శవమై ప్రత్యక్షం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)** దుకాణానికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటిలో నుండి వెళ్లిన వ్యక్తి శవంగా ప్రత్యక్షమైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ వుడ్స్ కాలనీకి చెందిన సూరకాంతి అశోక్ రెడ్డి(59) సోమవారం ఉదయం 10 గంటల సమయంలో దుకాణానికి వెళ్తున్నానంటూ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదంటూ మిస్సింగ్ కంప్లైంట్ అందిందన్నారు. ఫిర్యాదు ఆధారంగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని సూరకాంతి అశోక్ రెడ్డిని వెతికి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో సదరు వ్యక్తి తన నివాసానికి సమీపంలోని పాత మున్సిపల్ వాటర్ ట్యాంకులో శవమై కనిపించాడు. సాయంత్రం బతుకమ్మ పండుగ ఉండడంతో బతుకమ్మకు కావలసిన పూలు కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ట్యాంకు లో పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

# ప్రజాసేవలో కాంగ్రెస్ యువనేత

## - సొంత ఖర్చులతో గుంతలు పూడ్చిన యువనేత ప్రశాంత్



**చేవెళ్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా తన కాలనీవాసుల సమస్య పరిష్కారం కొరకు తన సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ యువనేత పొట్ట ప్రశాంత్ మొరం పోయించి చదును చేయించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఇంద్రారెడ్డి నగర్ కాలనీ ప్రధాన రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతల మాయం అయ్యి నీటితో నిండి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. సాయిబాబా గుడికి వెళ్లాలంటే మోకాళ్లలోతో నీరు ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాయిబాబా గుడికి వచ్చే భక్తులు, కాలనీవాసుల ఇబ్బందులను గమనించి తన సొంత ఖర్చులతో మొరం వేయించి గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. ప్రజలకు కొంత మేర ఇబ్బందిని తొలగించారు. బీజాపూర్ హైవే ప్రక్కన భవాని మాత వే బ్రిడ్జి నుంచి కాలనీ కి వెళ్లే రహదారి గుంతల మయం అయ్యిందని ఈ రోడ్డుకు మొరం వేసి చదును చేయిస్తానన్నారు. ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి వెళ్లే దారి గుంతల మయం అయ్యిందని మున్సిపల్ అధికారులకు సమస్యను చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్లను బాగు చేయించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

## దుర్గామాత అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### చండీ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** : దుర్గాదేవి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన చండీ హెూమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ సత్యనారాయణ, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు



**చేవెళ్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని నూతనంగా పదవి బాధ్యత స్వీకరించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గణేష్ కుండే తో కలిసి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చేవెళ్ల బిజెపి నాయకులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలగిపోతాయి

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్, ఆంజనేయ నగర్ కాలనీ లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు రవిసింగును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మన తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, దుర్గ మాత కమిటీ సభ్యులు కాలనీవాసులు, పాండు, ప్రభాకర్, గోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ నేత నర్సింహా మృతికి ప్రమాద భీమా రూ.2 లక్షల చెక్కు అందజేత

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల నర్సింహా యాక్సిడెంట్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మృతుని కుటుంబానికి చెందిన మీసాల నర్సింహా కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ రూ. 2 లక్షల చెక్కును మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా నరసింహ కుమార్తె ఎం. సుజాతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సెక్రెటరి హరినాద పాల్గొన్నారు.

# డిఎంహెచ్వో వెంకటేశ్వరరావు సేవలు అమోఘం

## - డిఎంహెచ్వో ఏఓ మహమ్మద్ షఫీయోద్దీన్



**చేవెళ్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు సేవలు అమోఘమని డిఎంఅండ్ హెచ్ఓ ఏఓ మహమ్మద్ షఫీయోద్దీన్ అన్నారు. జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావుకు పదవి విరమణ, వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పదవి విరమణ పొందిన డిఎం అండ్ హెచ్ వో ను పూలదండలు, శాలువాతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. పదవీ విరమణ తర్వాత మీ జీవితంఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

నా జీవిత ం ప్రజాసేవకు అంకితం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

నేను చనిపోయే వరకు నా మెడలో స్టెతస్కోప్, నా చేయి పేషెంట్ నాడిపై ఉంటుందని జిల్లావైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. పదవి విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను జీవించి ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాసేవ సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫతేనగర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు

## - ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ తివారి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో అనేక మంది మహిమగల అతి ప్రాచీనమైన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ పర్యవేక్షణలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ మెంబర్ సూరజ్ తివారి, బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ పాల్గొన్నారు. ఈ మేరకు ఫతేనగర్ మహిళలు ఆడపడుచులు భారీ సంఖ్యలో శ్రీ శ్రీ పోచమ్మ గుడి వద్దకు చేరుకుని చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ మా తల్లి బతుకమ్మ అంటూ ఆడి పాడిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మహిళలు, ఆడపడుచులు తీరక్క పువ్వులతో అద్భుతంగా బతుకమ్మలను ఇంటింటా తయారు చేసి



డప్పు చప్పులతో బతుకమ్మలను ఎత్తుకొని పోచమ్మ తల్లి గుడి ప్రాంగణానికి తరలివచ్చారు. పాడుతూ మహిళలు ఆడపడుచులు బతుకమ్మ పాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, రాజు ముదిరాజ్, కుమార్, కంచి రాజు, నగేష్, మల్లేష్, శ్రీనివాస్, చిట్టిబాబు, రాజు పటేల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ 'ఫ్రెండ్లీ పోలీసింగ్' లో మరో అడుగు

## వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేసిన బాలానగర్ సీఐ నరసింహారాజు



**బాలానగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, వారి ప్రతికూల భావనను మార్చడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్ఐఆర్ కాపీల కోసం స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోలీసులే వారి ఇంటికి వెళ్లి అందజేస్తారని వెల్లడించారు. సున్నితమైన కేసుల్లో సివిల్ డ్రెస్సుల్లో వచ్చి ఎఫ్ఐఆర్ ఇస్తారని, అలాగే ప్రతి ఫిర్యాదు దారునికి వాట్సాప్ ద్వారా కూడా ఎఫ్ఐఆర్ పంపుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా 65 ఏళ్ల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందజేసి, అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. ఈ వినూత్న కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్ నవనీత, కానిస్టేబుల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానం కోసం ఆలయాలకు రూ. 15,3000 వేలు విరాళం అందజేత

## - తన మానవత్వాన్ని చాటుకున్న పుప్పాల అజయ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ నగరం పాతబస్తీ చత్రినాక ప్రాంతానికి చెందిన పుప్పాల అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమలోని అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయం, మహానంది క్షేత్రాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ఆలయాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి భక్తుల కోసం శాశ్వత నిత్య అన్నదానం చేయాలని దృఢ సంకల్పంతో చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం నిత్య అన్నదానం నిర్వహించాలని అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ. 51,000, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయానికి రూ. 51,000, మహానంది శివాలయానికి రూ. 51,000 వేల రూపాయలు అన్నదానం నిమిత్తం ఆలయ నిర్వాహకులకు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్‌కుమార్ తన కుమారుడు పుప్పాల



మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల అశ్వీన్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్, పుప్పాల శ్రీరాగ్, బంటి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో మహా దుర్గ దేవిగా అమ్మవారి దర్శనము

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ మహా చండీగా అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారుభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు. రేపు దుర్గదేవిగా అలంకారముతొ దర్శనమివ్వనున్నారు అని అన్నారు



# భారీగా పట్టుబడ్డ గంజాయి

## - గంజాయి పట్టుకున్న రాచకొండ ఎస్ ఓ టి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హైదరాబాద్ లో డ్రగ్స్ , గంజాయి సరఫరా నియంత్రణకై ప్రభుత్వం ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా.. ఎక్కడికక్కడ దాడులు చేసి గంజాయి బ్యాచ్ ను అరెస్ట్ చేసినా.. పోలీసులు నిఘాపెట్టి తనిఖీ చేస్తూ గంజాయి రవాణ, విక్రయాలను అడ్డుకుంటున్నప్పటికీ గంజాయి దందా మాత్రం ఆగడం లేదు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూభావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, ఛత్తీస్? గఢ్, కర్ణాటక లనుంచి గంజాయి తీసుకొచ్చి సిటీలో అమ్ముతున్నారు. అడ్డదారిలో అమ్మకాలు జరుపుతూ కోట్లు గడిస్తున్నారు. యువతను మత్తులోకి దించుతున్నారు. మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్రప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా సెప్టెంబర్ 30న రాచకొండ కమిషనరేట్ పరిధి అబ్దుల్లాపూర్ మెట్ లో డీసీఎంలో గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వివరాలను వెల్లడించారు. సిమెంట్ బ్యాగుల మధ్యలో గంజాయి తరలిస్తున్న వాహనం అబ్దుల్లాపూర్మెట్ దగ్గర తనిఖీ చేయగా 11 క్వింటాళ్ల గంజాయి పట్టుబడింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 6 కోట్ల విలువ తెలిపారు. మహేశ్వరం పోలీసులు, ఎస్ఓటి పోలీసుల జాయింట్ ఆపరేషన్ చేసి గంజాయి తరలిస్తున్న కీలక నిందితుడిని పట్టుకున్నామన్నారు. గంజాయిని తరలిస్తున్న డీసీఎంను సీజ్ చేసి, నిందితులను అరెస్టు చేసి విచారిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. అయితే గంజాయిని తరలిస్తున్న వాహనానికి ముందుగా మరో వాహనం వెళ్లి.. చెక్ పాయింట్ల వద్ద పోలీసులు ఉన్నారా..? లేరా..? అనే విషయాన్ని గ్రహించి, సమాచారాన్ని చేరవేస్తూ.. ఒడిశా నుంచి అబ్దుల్లాపూర్మెట్ వరకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ముందు పోలీసుల తనిఖీలు ఉంటే వెంటనే ఎస్కార్ట్ వాహనంలోని వారు గంజాయి డీసీఎం డ్రైవర్ కు సమాచారం అందించి అప్రమత్తం చేస్తారు. ఇలా పుష్ప సినిమా తరహాలో అక్రమ గంజాయిని కొనసాగిస్తున్నారని.. తనిఖీల్లో అనుమానంతో డీసీఎంను పూర్తిగా చెక్ చేయడంతో అక్రమంగా గంజాయి రవాణ వ్యవహారం బట్టబయలైందని వెల్లడించారు.

# ఘనంగా అహ్మద్ గూడ 'టూ' బి.హెచ్.కే బ్లాక్-24' ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు





**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** అహ్మద్ గూడ 'టూ' బి. హెచ్. కే బ్లాక్-24' ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సెక్రెటరీ గుంటి సునంద, ప్రెసిడెంట్ కమల మాట్లాడుతూ బతుకమ్మ పండుగను గిన్నిస్ బుక్ రికార్డులో చేరినందుకు సంతోషం తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఐన బతుకమ్మ కళా ప్రాంగణం బతుకమ్మ శోభతో కళకళలాడింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను కనుల పండుగగా జరుపుకున్నారు. రంగు రంగుల పూల బతుకమ్మలు, వాటి చుట్టూ తిరుగుతూ ఆడిన కోలాటాలు, బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగుల హరివిల్లులా బతుకమ్మలు మహిళలు తమ ఇండ్ల నుండి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చారు. మహిళలు పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ వేదిక చుట్టూ తిరిగిన దృశ్యం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ వేడుకలు ముగిసే సమయంలో, అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ బతుకమ్మ సంబరాలు ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతాయని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుకునే బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా ఐక్యత, తెలంగాణ వారసత్వానికి సంబంధించిన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ వేడుక కేవలం పండుగ జరుపుకోవడమే కాకుండా మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ప్రయత్నమన్నారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల, వైస్ ప్రెసిడెంట జ్యోతి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ పెద్ద చెరువులో బతుకమ్మ కోలాహలం

## , పూల పరిమళం, పాటల మాధుర్యం, ఐక్యత ప్రతీకగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి నేతృత్వంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం మహిళలతో, యువతులతో కిటకిటలాడిందని తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పరిసర కాలనీల ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ, ఆటలతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో పరిసర కాలనీల మహిళలు, యువతులు హాజరై బతుకమ్మ పండుగను మరింత భక్తి, ఆనందాలతో కోలాహలంగా మార్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, వేములయ్య గౌడ్, ఆదినారాయణ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, నాంపల్లి రామేశ్వర్, మోరిశెట్టి సంతోష్ కుమార్, దామోదర్ గౌడ్, పాతూరి శ్రీధర్ గౌడ్, యంజాల జగన్, సాయిరాం గౌడ్, జయతేజ, చంద్రశేఖర్ మరియు పరిసర కాలనీల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత కు ప్రత్యేక పూజలు చేసిన ప్రభాకర్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధి ఆంజనేయ నగర్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతను మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సిహెచ్. ప్రభాకర్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, రవి సింగ్, ఎల్లేష్ , వెంకటేష్, రమేష్, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పూజలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** దసరా శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీ మహా దుర్గ దేవి విశేషాలంకరణలో మంగళవారం భక్తులచే పూజాలందుకున్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,ఆలయ చైర్మెన్,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్,ప్రేం ముదిరాజ్,రామరావు,పుట్టి నర్సింహా,శ్రీకాంత్,మారుతి గౌడ్,రాజేష్ యాదవ్,సదానంద్ పాల్గొన్నారు.

# కేశంపేట పోలీస్ స్టేషన్ లో రికార్డుల పరిశీలన డీసీపీ రాజేష్





**కేశంపేట సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)** శంషాబాద్ డీసీపీ బి. రాజేష్ 2025 సంవత్సరానికి సంబంధించిన క్రైమ్ రికార్డులు, పరిపాలనా అంశాల సమీక్ష నిమిత్తం కేశంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసు రికార్డులు, పెండింగ్ విచారణలను పరిశీలించిన డీసీపీ, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం.సి.సి. నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల సమయంలో చట్టం-సమాధాన పరిస్థితులు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక పహారా, ఇంటెలిజెన్స్ సేకరణ, బలగాల వినియోగంపై తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పాల్గొని, సంబంధిత అంశాలపై డీసీపీతో చర్చించారు. పోలీస్ సిబ్బంది కృషిని అభినందించిన డీసీపీ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి, చట్టాన్ని సమానంగా అమలు చేయాలని సూచించారు